# ఆన్‌లైన్ షాపింగ్

క్రితం సారి మనం ఆన్‌లైన్‌లో రైలు, విమానం టిక్కెట్లు ఎలా బుక్ చేసుకోవాలో తెల్సుకున్నాం. ఇప్పుడు ఆన్‌లైన్‌షాపింగ్ గురించి తెలుసుకొందాం. మీ దగ్గరున్న ఎస్‌ఎల్‌ఆర్ కెమెరాకు ఒక కొత్త జూమ్ లెన్స్ కొనాలని అనుకొన్నారా? లేదా జెమ్స్ బాండ్ నటించిన అన్ని సినిమాలు డివిడి రూపంలో కావాలనుకొంటున్నారా? లేదా, నిన్న కాక మొన్న రిలీజయిన కొత్త నోకియా మొబైల్ ఫోన్‌ని మీ సొంతం చేసుకోవాలనుందా? ఇలాంటివన్నీ , ఈ తిరుపతిలో సాధ్యమా?



రమేష్‌బాబు

ఇవేనా? ఇటువంటి చిన్నాచితకా కొనుగోళ్ళు కొన్ని లక్షల సంఖ్యలో రోజూ ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా జరుగుతున్నాయి.

ఎందుకు అతి తక్కువ ధరలో, అన్ని వేళలా అందుబాటులో వుండేలా, సులభంగా మనకు నచ్చిన వేళలో కొనుగోలు చేసుకునేలా, మన ఇంటికే చేరవేసేలాగా, కొన్ని లక్షల సామాన్లలను మనకు అందించేదే ఈ ఆన్‌లైన్ షాపింగ్ సౌకర్యం.

ఏమేమి కొనవచ్చు?

ఒక్కసారి దిగువ ఇచ్చిన టెబుల్ చూడండి. బట్టలు నుండి వాచస్ దాకా ఒక పాతిక రకాలు ఒక్కొక్క రకంలో వేలకొలది వస్తువులు మనకి కావలసిన అన్ని వస్తువులు ఉన్నాయికదా?

Apparal
Arts& prints
books
cd roms/ dvds
cosmetics
computers
flowers
sweets
furniture
gifts
handicrafts kitchen appliances
home decors
jewellery
leather
mobiles
movies
music
stationery
ferfumes
toys
watches
ఇంకా, ఇంకా...

### ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కడ చేయాలి?

మన తిరుపతి మార్కెట్‌లో లాగానే ఇన్‌టర్‌నెట్‌లో కూడా అన్ని రకాల ప్రత్యేక షాపులు కొన్ని వందల, వేల సంఖ్యలో వున్నాయి. మచ్చుకి కొన్ని షాపులు ఈ టెబుల్ లో ఇచ్చాము.

ebay.in - the best auction shop
b&bazaar.com
future bazaar.com
gadgets.in - for latest in gadgets
india plaza.in
univercell.in - for best deals in mobiles
the hindu shopping.com
shopping. rediff.com
shopping. indiatimes.com
jjmenta.com - the best photograpy items shop
ఇలాంటి online stores ఎన్నోఎన్నెన్నో

ఈ దుకాణాలు అన్నీ మీ కోసం 24 గంటలూ తెరిచే వుంటాయి. ఆన్‌లైన్‌లో ఆయా సైట్స్‌లోకి వెళ్లి మనం ఎప్పుడైనా షాపింగ్ చేయవచ్చు. ఎప్పుడు పడితే అప్పుడే. 24 X 7 ప్రాతిపదిక మీద అమ్మే ఈ ఆన్‌లైన్ స్టోర్స్ అందించే సేవలు, మన ఇష్టం వచ్చినప్పుడు, మన ఇష్టప్రకారం, మనకి నచ్చే పద్దతిలో, మనకి నచ్చే ధరలో కొనుక్కోవచ్చు. సదా మనకు సేవలు చేయటానికి వారు సిద్ధంగా వుంటారు. ఇక్కడ కష్టమరు ఎప్పుడూ కింగే అన్నమాట.

### డబ్బులు ఎలా చెల్లించాలి?

ఈ ఆన్‌లైన్‌లో అన్ని విధాలుగా డబ్బు చెల్లించే మార్గాలున్నాయి. సాధారణంగా చెల్లించే మార్గం మన దగ్గరున్న క్రెడిట్ కార్డు ద్వారా గానీ, డెబిట్ కార్డు ద్వారా గానీ లేదా " క్యాష్ ఆన్ డెలివరీ" పద్దతి ద్వారా, వస్తువుఅందిన తర్వాత గానీ డబ్బు చెల్లించవచ్చు.అంతేగాక, ఈ ఆన్‌లైన్ షాపులకు అన్నింటికీ బ్యాంక్ అకౌంట్స్ ఉంటాయి కదా. ఆ బ్యాంక్ అకౌంట్స్‌లో ముందస్తుగా డబ్బు జమా చేస్తే కూడా వస్తువులు మన ముంగిట్లోకి వస్తాయి.

### సెకండ్ హ్యాండ్ వస్తువులూ కొనవచ్చు

ఈ ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా మనం క్రొత్త వస్తువులే కాకుండా సెకండ్ హాండ్ (ప్రీ-ఒన్‌డ్) వస్తువులు కూడా కొనుక్కోవచ్చు. 2008 మోడల్ కార్ల నుండి 1940, 1950 లలో విడుదల చేసిన తపాలా స్టాంఫ్ దాకా, ఖాళీ స్థలాల నుండి, ఇండిపెండెంట్ ఇళ్ళ దాకా, అన్నీ దొరికే చోటు ఈ ఆన్‌లైన్ స్టోర్స్.

### బేరాలాడవచ్చా?

బేరాలాడే వారికి కూడా ఈ ఆన్‌లాన్ స్టోర్స్‌లో చాలా లాభాలే. చాలా ఆన్‌లైన్ స్టోర్స్‌లలో వేలం ద్వారా అమ్ముడయ్యే శాతం ఎక్కువ. ఒక్క రూపాయి దగ్గర మొదలయ్యెన ఈ ఆన్‌లైన్ వేలం, కొన్ని సార్లు నమ్మశక్యం కాని తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులు సొంతం చేసుకొనే వీలు కల్పిస్తాయి. సాధారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎయిర్‌లైన్ టిక్కెట్‌లు ఈ కోవలోకే వస్తాయి.

### స్పెషల్ స్కీమ్స్ వల్ల బోలెడు లాభాలు

వేలంలో తక్కువ ధరకు కొనుగోలు చేయటమే కాదు, ఈ ఆన్‌లైన్ స్టోర్స్ అప్పుడప్పుడు ప్రకటించే స్పెషల్ స్కీమ్స్ వల్ల కూడా బోలెడు లాభాలుంటాయి.

ఆన్‌లైన్ షాపులు ఒక్కో సీజన్‌లో ఒక్కొక్క రకంగా స్పెషల్ స్కీమ్‌లు చేపడుతాయి.

ఇట్లాంటి స్పెషల్ స్కీమ్స్ ద్వారా

కొనుక్కుంటే చాలా లాభాలున్నాయి.

## కొన్ని స్కీమ్స్

### 1. ఫ్రీ గోల్డ్ కాయిన్స్

1. కొన్ని ఖరీదైన వస్తువులను ఆన్‌లైన్లో కొన్నపుడు ఫ్రీ గోల్డ్ కాయిన్స్ ప్రకటిస్తుంటారు.

### 2. స్పెషల్ డిస్కౌంట్

స్పెషల్ డిస్కౌంట్ వుంటాయి. సాధారణంగా బుక్స్ మరియు ఎలక్ట్రానిక్ ఐటమ్స్ మీద 20% నుండి 50% దాకా డిస్కౌంట్స్ ప్రకటిస్తుంటారు.

### 3.ఎక్స్‌చెంజ్/ ట్రేడ్-ఇన్ ఆఫర్స్

మన వద్ద వున్న వస్తువులను ఇచ్చేసి, కొత్తవి తీసుకోవటం. మామూలు షాపుల్లో అన్నీ మన ముందరే జరుగుతాయి. ఆన్‌లైన్లో మనం, మన వద్ద వున్న పాత వస్తువును ముందుగా పంపితే, దాన్ని తీసుకుని కొత్తది పంపుతారు. దీనికి డబ్బులు చెల్లింపులు కూడా మాములు పద్ధతిలోనే జరుగుతుంది.

### 4.బై వన్ గెట్ వన్ ఆఫర్

ఒకటి కొంటె ఒకటి ఉచితం. తిరుపతిలో చాలా షాపుల్లో వున్నట్టే ఆన్‌లైన్లో కూడా ఈ స్కీం వుంది.

### 5.క్యాష్ బ్యాక్ ఆఫర్ / మనీ బ్యాక్ ఆఫర్

మనకి కొనుక్కొన్న వస్తువులు ఒకవేళ నచ్చక పోతే వాటిని తిరిగి ఇచ్చే ప్రాతిపదికన కొన్ని ఆన్‌లైన్ షాపు తమ కాస్ట్‌లీ ఐటమ్స్‌ని అమ్ముతున్నాయి. అంటే నచ్చకపోతే రిటన్ చెయ్యవచ్చు అన్నమాట.

### 6. ఫ్రీ ఎక్ససరీస్ ఆఫర్

ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే దానికి అనుబంధంగా ఉపయోగించే వాటిని ఉచితంగా ఇవ్వటం. అంటే... సెల్‌ఫోన్ కొంటే మెమోరికార్డు, డాటా కార్డులను ఉచితంగా ఇవ్వటంలాగా అనమాట.

### 7.బాల్క్ ఆఫర్/ కార్పోరేట్ గిఫ్ట్ ఆఫర్

ఒకే వస్తువును ఎక్కువగా కొనుగోలు చేస్తే, మార్కెట్ ధర కంటే బాగా తగ్గించే ఇచ్చే స్కీములు కూడా వున్నాయి.

### 8.ప్రమోషనల్ ఆఫర్

కొత్తగా ఓ వస్తువును మార్కెట్‌లో విడుదల చేసేపుడు, ఆ వస్తువు వినియోగదారుల్లో ప్రచారం కావటానికి తక్కువ ధరకు ఇస్తారు. ఇలాంటి వాటిని ప్రమోషనల్ ఆఫర్స్ అంటారు.

ఇలా రకరకాల స్పెషల్ స్కీమ్స్ ద్వారా అమ్మే స్పెషల్ ఐటమ్స్ ఒక్కోసారి అత్యంత తక్కువ ధరలకే ఆన్‌లైన్‌లో దొరుకుతాయి.

### డోర్‌డెలివరీకి ఇన్సురెన్సు

చాలా వరకు ఫ్రీ డోర్ డెలీవరీ పద్ధతిలో వస్తువులను అమ్మే ఈ ఆన్‌లైన్ స్టోర్స్, ఫ్రీ ట్రాన్స్‌ఫోర్ట్ ఇన్సురెన్స్ కూడా అందిస్తాయి. అంటే, మనము కొన్న వస్తువులు మన ఇంటికొచ్చే దాకా వాటికి భీమా పథకమన్నమాట. కొన్ని సార్లు కొన్ని చిన్నచిన్న పట్టణాలకి, పల్లెకు, గ్రామాలకు సరఫరా నిమిత్తం చార్జీ వసూలు చేస్తాయి.

### ఇన్ని లాభాలా:

అవునండీ మరి ఇన్నీ లాభాలే. ఇవే గాకుండా, ఇంకా ఉన్నాయి. అన్ని వస్తువుల మీదా వారెంటీనే కాకుండా గ్యారంటీ గూడా ఇస్తున్నాయి.

### ఇన్‌స్టాల్‌మెంట్లో చెల్లింపు

నెల నెల కొంత కొంతగా చెల్లించి వస్తువులు కొనేఅలవాటు వున్న వారిని దృష్టిలో పెట్టుకుని, కొన్ని ఆన్‌లైన్ షాపులు తమ సేవలను అందుబాటు పెట్టాయి.

తక్కువ నెలసరి చెల్లింపులతో కాస్ట్‌లీ ఐటమ్స్ (టివి, ఎసిలు లాంటివి అన్నమాట) లను అమ్ముతున్న ఆన్‌లైన్ స్టోర్స్ లెక్కకు మిక్కిలిగా వున్నాయి.

### ఎంపిక ఎంతో సులభం

మనం కొనదలచుకున్న వస్తువులో ఏఏ సౌకర్యాలు కావాలని కోరుకుంటామో, ఆయా సౌకర్యాలున్న వస్తువు ఏదో ఆన్‌లైన్ షాపింగ్‌లో సులభం.

ఉధాహరణకు ఓ సెల్‌ఫోన్ కొనాలనుకున్నారు. అందులో ఎఫ్.ఎం వుండాలి. ఎం.పి 3 ప్లేయర్ వద్దు. అలాగే కెమరా వుండాలి. బ్లూటూత్ వద్దు. ఖరీదు కూడా ఏ 3000 రూపాయల లోపే వుండాలని మీరు భావిస్తారు. మీకు కావాల్సిన సౌకర్యాలకు, 3000 రూపాయల లోపు వచ్చే సెల్‌ఫోన్ ఏది అందుబాటులో వుందని తెల్సుకోవటం మామూలు షాపింగ్‌లో సాధ్యం కాదు. అదే కొన్ని ఆన్‌లైన్ షాపింగ్ సైట్స్‌లో సాధ్యం. సెల్‌పోన్లే కాదు, కెమరాలు, వాషింగ్ మిషన్లు ఇలా ఎన్నో ప్రొడెక్ట్ మనం కోరుకునే సౌకర్యాలు ఏ కంపెనీలో ఎంత ధరలో లభ్యమవుతోందో తెల్సుకుని కొనుగోలు చేయవచ్చు.

ఆ విధమైన సెర్చింగ్ విధానాన్ని కూడా ఆన్‌లైన్ షాపింగ్‌సైట్లు వినియోగదారులకు అందుబాటులో పెడుతున్నాయి.

### ఆన్‌లైన్ షాపింగ్‌లో నష్టాలు

కొంచెం జాగ్రత్తగా లేకుండా ఉంటే ఎక్కడైనా నష్టమే కదా. ఇక్కడ కూడా అంతే అంతర్జాతీయంగా ఆమోదించబడిన "వెరిసింగ్ సెక్యూర్ " గుర్తింపులున్న ఆన్‌లైన్ స్టోర్స్ ద్వారా కొనటం చాలా శ్రేయస్కరం. కొన్న తర్వాత ఓ నాలుగైదు రోజులు ఎదురు చూడవలసి వస్తుంది. ఈ ఆన్‌లైన్ కొనుగోలు పద్ధతిలో.

మరీ, ఇన్ని లాభాలున్న ఈ ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా మీరు కూడా లాభపడాలంటే కొంచెం ఓపికగా, కొంచెం జాగ్రత్తగా ఉంటే చాలు ప్రపంచంలో ఏ మూలనున్నా సరే, మీకు కావలసిన అన్ని వస్తువులు మీ ముంగిట్లోకే వచ్చి వాల్తాయి. మరి మీరు రెడినా? మళ్ళీ వచ్చేసారి, మరిన్నీ విషయాలతో.

please note: almost all manufatures and service providers, national distributors, big brand houses ect., have thier own shopping sites. most of these sell thier items on-line

**రచయిత : తిరుపతిలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కనెక్ట్ ప్రాజెక్టులో చీఫ్ మేనేజర్ (సిస్టమ్స్)**